


హైదరాబాద్ వార్త


# వివాహేతర సంబంధాలు..
# అనుమానాలతో ఆత్మహత్యలు

- మంటకలుస్తున్న మానవబంధాలు
- అధికశాతం ఒంటరి కుటుంబాల్లోనే
- పిల్లల ప్రాణాలు తీస్తున్న బాధిత దంపతులు
- ఇటీవలే మేడిపల్లిలో తల్లి,కుమార్తె మృతి



**హైదరాబాద్, మే16, ప్రభాతవార్త:** దంపతుల నడుమ అనుమానం పెనుభూతమై కుటుంభాలనే వెలవేస్తుంది. చిన్నపాటి మనస్పర్ధలు, గొడువలకు సర్దిచెప్పేవారు లేక క్షణికావేశంలో మరణశాసనాలు రాసుకుంటున్నారు. నా అనేవారు లేకపోవడంతో లోలోపల కుంగిపోతూ జీవింతపై విరక్తి చెందుతున్నారు. కుటుంబంలో యజమానితో పాటు సలహ, సూచనలు చేసేందుకైన ఒక ఇంటికి పెద్ద దిక్కు ఉంటేనే ఆ కుటుంబం పచ్చగా ఉంటుందనే పూర్వీకులు చెబుతుండేవారు. కానీ ప్రస్తుత కాలంలో జీవిత అనుభవాలు, కుటుంబ బంధాలు తెలియక ఒంటరి జీవనానికి ఇష్టపడి అర్ధాంతరంగా ముగింపు పలుకుతున్నారు. ముక్కుపచ్చలారని పసిపిల్లలను సైతం ప్రాణాలను తీసి దాంపత్యానికే మాయని మచ్చగా మిగులుస్తున్నారు. ఇటీవల కాలంలో ఇష్టపడ్డ అమ్మాయి దక్కలేదనే కేపీహెచ్‌బీ కాలనీ పరిధిలో తన భర్తనే కిరాతకంగా చంపాడు ఓ ప్రభుద్ధుడు. బాలాపూర్ ఘటనలో భార్యపై అనుమానంతో భర్త అంతమొందించాడు. ఇక మేడిపల్లి పరిధిలో భార్యపై అనుమానంతో ఇరువురి నడుమ తరచు గొడువుల కారణంగా ముగ్గురు పిల్లలతో కలిసి చెరువులో దూకడంతో తల్లి,కుమార్తె మృతి చెందారు. ఇలా ఎన్నో ఘటనలు నగరంలో జరుగుతున్నాయి. సంతోషం, ఆనందంతో దాంపత్యాన్ని సాగాల్సిన దంపతులు ఆర్థికసమస్యలు, అత్యాశలతో తికమక ఆలోచనలతో బతుకే లేకుండా చేసుకుంటున్నారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత ఆరు నెలల్లో సుమారు వందకు పైగా కేసులు నమోదైనట్లు రికార్డులు చెబుతున్నాయి.

**సోషల్‌మీడియాతోనే కలహాలు..చిన్నాభిన్నం...**

కుంటుభాల్లో చిచ్చురేపేది అధికంగా సోషల్‌మీడియానే. పరిచయం లేని వారిని కూడా బంధం కలిపేలా చేస్తూ వ్యక్తిగత పనులన్నింటిని దూరం పెట్టి దానికే అకింతమవుతున్నారు. పిల్లలను సైతం పట్టించుకోకపోవడంతో చిర్రుబుర్రులాడుతూ దంపతుల నడుమ చీటికిమాటికి అయ్యే చిన్నపాటి గొడువలే విడాకులు తీసుకునే వరకు వస్తున్నాయి. అపరిచిత వ్యక్తిల ఫోన్‌లు వచ్చిన అనుమనాలు రేకెత్తిస్తున్నాయి. ఆలుమగల్లో పరస్పరం ఎవరైనా ప్రశ్నించిన కలహాలకు ఆజ్యంగా మారుతోంది. వాట్సాప్‌లు, ఫోన్‌మెస్సేజ్‌లు, ఇన్‌స్టా, ఎక్స్, తదితర వాటిలో సరదాగా చాటింగ్‌లు చేసిన వ్యసనంగా మారుతోంది. అపరిచిత వ్యక్తులు మాయమాటలు, పొగడ్తలకు తలొగ్గడమే కాకుండా తనకంటూ ఒక భరోసా, ప్రోత్సాహకాలతో ఆలోచనతీరు, మైండ్ డైవర్షన్‌కు దారి తీస్తుందని సైకాలాజిస్టులు చెబుతున్నారు. భార్య భర్తల అనుబంధం కొనసాగాలంటే ప్రేమనురాగాలు, ఆత్మీయబంధాలు, బంధుగణం, పెద్దరికంతో కలుపుగోలుగా మాటలు ఉంటేనే ఆనందకరమైన జీవనం సాధ్యపడుతుందని సూచిస్తున్నారు. సంసారం అనే బతుకులో బాధలు, సంతోషాలు ఉంటాయని, ఈ రెండింటిని పంచుకునేందుకు నా అనేవారు ఉంటేనే లైఫ్ ఇజ్ బ్యూటిఫుల్. ఏదీ కొరవడిన విచ్ఛినానికి బీజం పడుతుందని వివరిస్తున్నారు.

**పెద్దోలు ఉన్నారే....**

ఇంటి పెద్ద దిక్కు లేపోతే వెలతీ స్పష్టంగా కనిపిస్తుంది. యాంత్రిక జీవనంలో పగలు రాత్రి తేడా లేకుండా బిజీబీజిగా ఉన్న పని ఒత్తిడితో కుటుంభానికి కొంత సమయం కూడా కేటాయించకుండా ఉంటున్నాం. దీంతో ఒంటరిగా ఫీలింగ్ రావడంతోనే ఏవేవో అనవసరపు ఆలోచనలు, అప్పటికే ఆర్థికభారాలు సతమతమవుతున్న సందర్భంలో మాట్లాడే తోడుకు ఆకర్షితులవుతున్నారు. దీంతోనే హాయ్..భాయ్..అనే నుంచి క్లోజ్‌నెస్ ఏర్పడడంతోనే అనుమనాలు ప్రారంభం. చిన్నపాటి గొడువలను సాగదాయకుండా అడ్డువేసేందుకు ఎవరో ఒకరు మన బాధలు పంచుకుంటే సద్దుమణుగుతాయి. కానీ పెద్దవాళ్ల ఇగోలతో అమాయక పిల్లల జీవితాలు పణంగా పెట్టాల్సిన దుస్థితి. స్వస్థలానికి దూరంగా ఉద్యోగాలు, వ్యాపారాలకై సిటికి వచ్చినవారే ఉన్నారు. పెద్దదిక్కుగా ఉన్న తల్లిదండ్రులు పిల్లల కుటుంభాల అయిన అద్దె నివాసాల్లో ఉండే కర్మ మాకు పట్టలేదనే ఇగో మాటలతోఒంటరిగా సొంత ఇంటిలో ఉంటూ బంధాలకు దూరమవుతున్నారు. ఉద్యోగాలు, వ్యాపారాలు వదిలి రాలేక ఏడాదికో ఆరు నెలలకో బాధలు, కష్టాలు దిగమింగుకుని పండుగ, శుభకార్యాలకే వచ్చిపోయిన బాంధవ్యాలు మెరుగుపడడం లేదనే తెలుస్తోంది.

# 'పారిశుధ్య నిర్వాహణ' పై జిహెచ్‌ఎంసి ఫోకస్



-రోడ్లు, నాళాలు, ఖాళీప్రదేశాల్లో చెత్తవేస్తే ఫైన్‌లు
-గత రెండున్నర నెలల్లో రూ.44లక్షల జరిమానా
-అత్యధికంగా మూసాపేట్.. అత్యల్పంగా గోషామహాల్
-పరిశుభ్రతపై అవగాహన పెంచేందుకే అంటున్న అధికారులు

**హైదరాబాద్,మే 16,ప్రభాతవార్త:** నగరంలో స్వచ్ఛత, పారిశుధ్య నిర్వహణపై జీహెచ్‌ఎంసీ ఫోకస్ చేసింది.. గ్రేటర్ పరిధిలోని రోడ్లపై చెత్త వేస్తే చలాన్ల మోత మోగిస్తున్నారు.. నాళాలు, చెరువులు, ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేస్తున్న వారిని గుర్తించి జరిమానాలు విధిస్తున్నారు. పారిశుద్ధ నిర్వహణ, జరిమానాల విధించడానికి కాంప్రెన్సివ్ చలాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం (సిసిఎంఎస్) యాప్ తీసుకొచ్చారు.. దీని ఆధారంగా చెత్త వేస్తున్న వారిపై జరిమానాలు విధిస్తున్నారు. మార్చ్ 1న యాప్ తీసుకురాగా గ్రేటర్ పరిధిలో ఉన్న 30 సర్కిళ్ల పరిధిలో గత రెండున్నర నెలల్లో దాదాపు 44 లక్షల రూపాయల చలాన్స్ విధించారు. వీటిలో అత్యధికంగా మూసాపేట సర్కిల్లో 7 లక్షల 86 వేల 500 రూపాయల జరిమానాలు విధించారు.. అత్యల్పంగా గోషామహల్ సర్కిల్లో 4,800 రూపాయల ఫైన్స్ వేశారు.

**ఇదివరకే ఉన్నా..**

రోడ్లపై, ఇతర ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానాలు విధించే విధానం ఎప్పటి నుంచో ఉన్నా అది కేవలం మొక్కుబడిగా ఉండేది. చలాన్స్ వేసి రసీదు ఇచ్చేవారు కానీ ఇప్పుడు జరిమానాల విధానం పారదర్శకంగా అమలయ్యేందుకు మొబైల్ యాప్‌ను తీసుకొచ్చారు. శానిటేషన్ విభాగానికి సంబంధించిన జరిమానాల విధింపును ఏఎంఒహెచ్‌లు , నిర్మాణ వ్యర్థాలపై ఉండే జరిమానాలను టౌన్ ప్లానింగ్ అధికారులు విధిస్తున్నారు. ఈ యాప్ లో సర్కిళ్ల వారీగా అధికారులకు లాగిన్‌లు ఇచ్చేశారు.. జరిమానా విధించేటప్పుడు ఉల్లంఘన ఫొటో తీసి... అధికారి పేరు, జరిమానా మొత్తం, ఉల్లంఘనుల పేరు, ఫోన్ నెంబరు, చిరునామాతో డిజిటల్ రసీదు వస్తుంది. అన్ని రకాల జరిమానాలు యాప్ ద్వారా ఆన్లైన్ లోనే చెల్లించాల్సి ఉంటుంది. జరిమానాలు చెల్లింపు వివరాలు ఎస్ఎంఎస్ రూపంలో ప్రజలకు పంపిస్తున్నారు.. ఉల్లంఘన జరిగిన ప్రాంతం, లోకేషన్ క్యాప్చర్ చేసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు.

**19రకాల ఫైన్లు..**

రోడ్డుపై చెత్త వేయడం, బహిరంగ మూత్ర విసర్జన చేస్తే రూ.100, గోడలపై రాతలు, కాలువల్లో చెత్త వేస్తే రూ.1,000 ఫైన్ వేస్తున్నారు. దుకాణదారులు రోడ్డుపై చెత్త వేస్తే రూ.1000-2000, అనుమతి తీసుకోకుండా వాల్ పోస్టర్లు వేస్తే రూ.2000, అనుమతి లేని బ్యానర్లు, కటౌట్లపై రూ.5000ఫైన్ వేస్తూన్నారు.. అలాగే బస్తీలు, కాలనీ రోడ్లపై, ఖాళీస్థలాల్లో సీ అండ్ డీ వేస్ట్ డంపింగ్ చేస్తే 5వేలు చెరువులు, రోడ్లు, నాలాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తే 5వేలు, బహిరంగంగా ప్లాస్టిక్‌ను కాలిస్తే 5వేలు, ప్లాస్టిక్ కవర్లు, సంచులు అమ్మినా, స్టోర్ చేసి పెట్టుకున్నా మొదటి సారి 10వేలు, రెండో సారి దొరికితే 25వేలు, మూడోసారి దొరికితే షాప్ సీజ్ చేస్తామంటున్నారు అధికారులు. నిర్మాణ వ్యర్థాలను అనుమతి లేని వాహనాలకు ఇచ్చే సంస్థలకు 50వేల జరిమానాలు వేస్తున్నారు..నగరంలో పారిశుద్యాన్ని మెరుగుపరిచేందుకు, ప్రజల్లో పరిశుభ్రతపై బాధ్యతను పెంచేందుకు చలాన్స్ విధిస్తున్నామంటున్నారు బల్దియా అధికారులు పేర్కొంటున్నారు.

# వర్షాలకు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

-నాలాలు, వాటర్ లాగిన్‌పాయింట్లపై ప్రత్యేక దృష్టి
-శాఖల సమన్వయంతో కంట్రోల్‌రూం ఏర్పాటు
-జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ట్రాఫిక్ అడిషనల్ సిపి జోయల్ డెవిస్ తదితరులు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** వర్షాకాలంలో నగర ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పేర్కొన్నారు. శుక్రవారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో మాన్సూన్‌కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్ల పై జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ట్రాఫిక్, పోలీస్ ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మాన్సూన్ సీజన్ లో నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో జోన్‌ల వారిగా డీసిల్టింగ్ పనుల పురోగతి, వాటర్ లాగిన్ పాయింట్లు, వర్షాలతో సంభవించే సంక్షోభ పరిస్థితుల పరిష్కారంపై చర్చించి పలు సూచనలు చేశారు. ప్రధాన నాలాలు, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్‌లను వేగవంతంగా పూర్తిగా శుభ్రం చేయాలని ఆదేశించారు. వాటర్ లాగిన్ పాయింట్ లకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్, జీహెచ్‌ఎంసీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్‌ను అవసరం మేరకు ఏర్పాటు చేయాలన్నారు.మొబైల్ రెస్పాన్స్ టీమ్ వాహనానికి జీహెచ్‌ఎంసీ లోగో తో సైనేజి బోర్డు పెట్టాలని, వారి ఫోన్ నెంబర్లను అన్ని పోలీస్ స్టేషన్ లో (ఎస్.హెచ్.ఓ) ఇవ్వాలని తెలిపారు. జీహెచ్‌ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ శాఖల మధ్య సమన్వయం ఉండేలా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు. పోలీస్ కంట్రోల్ రూం వద్ద జిహెచ్‌ఎంసి స్టాఫ్ షిఫ్ట్ సిస్టమ్ 24 గంటలపాటు పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో కలిసి కట్టుగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో ముందుకు పోవాలన్నారు.ట్రాఫిక్ అడిషనల్ సిపి జోయల్ డేవిస్ మాట్లాడుతూ... రోడ్డు తవ్వకాలు చేసి విడిచిపెట్టకుండా వెంటనే తొలగించాలని, తద్వారా వర్షాల సందర్భంలో ట్రాఫిక్ ఇబ్బందులకు గురవుతున్నదని, ఇలాంటి పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చెట్లు పడిపోవడం వలన కూడా ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని, ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతంలో ముందస్తుగా చెట్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు,వర్షాల సందర్భంగా వాహనాలు బ్రేక్ డౌన్ అయ్యే సందర్భంలో కూడా సమస్య ఎదురవుతుంది. అందుకు జిహెచ్‌ఎంసి పెద్ద క్రేన్ లను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ సరఫరా నిలిచి పోయిన సందర్భంలో సిగ్నల్ వ్యవస్థ కూడా పని చేయకపోవడం వల్ల ఇబ్బందులు ఎదరువుతున్నాయని అక్కడ ఒక ట్రాఫిక్ పోలీస్ తో పాటుగా ముగ్గరిని పెట్టినా పరిష్కారం కావడం లేనందున సిగ్నల్ కు బ్యాక్ ఆఫ్ బ్యాటరీ ఏర్పాటు చేయాలని, వెదర్ అలెర్ట్ సకాలంలో సరియైన విధంగా అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, వెంకన్న, రవికిరణ్, అపూర్వ చౌహాన్, హేమంత్ సహదేవ్‌రావు, సి.ఈ రత్నాకర్, జోనల్ఎస్ఈలు మహేశ్వర్ రెడ్డి, శంకర్, సిసిపి శ్రీనివాస్, ఈఈలు, డిఈ లు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో కబ్జాదారులకు సిరులు కురిపిస్తున్న
# రెవెన్యూ అధికారుల అలసత్వం

- మణికొండలో రూ.5.కోట్ల ప్రభుత్వ భూమి కబ్జార్పణం
- దొంగ పట్టాలతో పక్కా ఇళ్లు నిర్మించుకుంటున్నా పట్టించుకోని అధికారులు
- ప్రభుత్వం 278.పట్టాలిస్తే... ఇప్పుడు 500.కు పైగా ఇళ్ళు వెలిశాయి



మణికొండ సర్వే నెంబర్ 261.లో ఇటీవల వెలిసిన కొన్ని అక్రమ నిర్మాణాల దృశ్యం

**నార్సింగి, మే 16 ప్రభాతవార్త :** గండిపేట మండల రెవెన్యూ అధికారుల అలసత్వం కబ్జాదారులకు సిరుల పంట పండిస్తుంది. రెవెన్యూ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రభుత్వ భూమి హారతి కర్పూరంలా కరిగిపోతోంది. తెలియకుండా కబ్జాలు జరిగితే సరిపుచ్చుకోవచ్చు కానీ... అంతా రెవెన్యూ అధికారుల కనుసన్నుల్లోనే ఈ కబ్జాల భాగోతం జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ కబ్జాల పర్వం వెనుకాల కొంత మంది రాజకీయ నాయకులు, వారి శిశ్యులు కూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. గండిపేట మండలంలో కంచే చేను మేసిన చందంగా తయారైంది రెవెన్యూ అధికారుల తీరు. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసమే విధులు నిర్వహిస్తున్నామన్న వాస్తవాన్ని గండిపేట మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది మరిచి పోయినట్లు ఉన్నారు. అందుకే ఇక్కడ కబ్జాదారులు దర్జాగా సర్కారు భూమిని కబ్జా చేసేస్తున్నారు.

**మణికొండలో...**

గండిపేట మండలం మణికొండ గ్రామ సర్వే నెంబర్ 261.లో ఉన్న పదెకరాల స్థలంలో రెండు ఎకరాలు దేవాలయాలకు వదిలిపెట్టారు. 2.వేల గజాల స్థలంలో ఆర్టీఏ కార్యాలయం నిర్మించారు. కొంత స్థలంలో స్మశాన వాటికలున్నాయి. మిగిలిన ఏడెకరాల స్థలంలో 278. మంది పేదలకు 60.గజాల పట్టాలను అప్పటి సర్పంచ్ కొండకళ్ల లక్ష్మమ్మ రామకృష్ణారెడ్డి హయాంలో, ఎమ్మార్వో హన్మంత్‌రెడ్డి ఇవ్వడం జరిగింది. 60.గజాల పట్టాలకు కేటాయించిన తరువాత చాలా స్థలం ఖాళీగా ఉండేది. మణికొండలోని భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. గత ఆరు నెలల కాలంలో ఏకంగా 20.పట్టాల వరకు దొంగ పట్టాలు తయారు చేసి ఇతరులకు అమ్మినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. కొన్ని పట్టాలలో రెండంతస్థుల భవనాలు కూడా నిర్మించుకున్నారు. ఒక్కో 60.గజాల దొంగ పట్టాను రూ.25-30.లక్షల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం 278.మంది పేదలకు మాత్రమే 60.గజాల పట్టాలను కేటాయించగా ఇప్పుడు ఏకంగా అవి 500.కు పైగా పెరిగిపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికార గణం స్పందించి కబ్జాలన్నింటిని తొలగించి, కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**దొంగ పట్టాలపై చర్యలు తీసుకోవాలి**
**: మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి**



మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కె.రామ కృష్ణారెడ్డి

2006.వ,సంవత్సరంలో మణికొండలో కేవలం 278.పట్టాలు మాత్రమే ప్రభుత్వం ఇచ్చిందని, ఆ తరువాత కొందరు దొంగ పట్టాలు సృష్టించి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో రేకుల ఇళ్ల నిర్మించి సొమ్ము చేసుకుంటున్నారని మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ దొంగ పట్టాలు ఎక్కడి నుంచి వస్తున్నాయో? ఎవరు సృష్టిస్తున్నారో? అధికారులు విచారించాల్సిన అవసరం ఉందన్నారు. దర్జాగా కబ్జాలు జరుగుతున్నా రెవెన్యూ యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. భావి పౌరుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కబ్జాలన్నింటిని తొలగించి ప్రభుత్వ స్థలంను కాపాడాలని, లేదంటే జిల్లా కలెక్టర్, రెవెన్యూ మంత్రిని కలిసి ఈ కబ్జాల విషయంపై ఫిర్యాదు చేస్తామని రామకృష్ణారెడ్డి వివరించారు.

**తహసీల్దార్ వివరణ :**



గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి

మణికొండలో జరుగుతున్న 60.గజాల కబ్జాల పర్వంపై "ప్రభాతవార్త" గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి వివరణ కోరగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తే కఠినంగా శిక్షిస్తామని తెలిపారు. నేనే స్వయంగా వెళ్లి ఎన్ని పట్టాలు ప్రభుత్వం ఇచ్చింది? ఎన్ని అదనంగా వచ్చాయో? పరిశీలిస్తానని పేర్కొన్నారు. కబ్జాదారులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కబ్జా చేసిన ప్రతీ ఒక్కరిపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. నా హయాంలో ఒక్క గజం ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసినా ఊరుకునేది లేదని, కొత్తగా వెలిసిన గుడిసెలు, రేకుల ఇళ్లు, పక్కా ఇళ్లు అన్నింటిని కూల్చి వేస్తామని స్పష్టం చేశారు.

# డ్రగ్స్‌నియంత్రణలో హైదరాబాదే అగ్రస్థానం

- అంతర్జాతీయ గుర్తింపు...సిపి సివి ఆనంద్‌కు అవార్డు ప్రదానం
-దుబాయ్ సమ్మిట్ వేదికగా ప్రతినిధుల ప్రశంసల వెల్లువ





ఎక్స్‌లెన్స్ ఇన్ యాంటీ నార్కొటిక్ అవార్డుతో నగర సీపీ సీవీ ఆనంద్‌తో ప్రతినిధులు

**హైదరాబాద్, మే16, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలు, వినియోగ అక్రమ రవాణా నేరాలు సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయి. భవిష్యత్తునే నిర్మించాల్సిన యువత డ్రగ్స్ వ్యసానానికి బానిసై కుటుంబాలకు పెనుభారమవుతున్నారు. దీన్ని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాస్క్‌గా తీసుకొని విద్యార్థులు, పౌరులకు అవగాహన కల్పించడంతో విక్రయదారులను గుర్తించి కఠినచర్యలు చేపడుతున్నారు. ఎక్కడికక్కడ కట్టడియే పరమావధిగా భావించి నిరంతరం దానిపై నిమజ్ఞమయ్యారు నగర పోలీసులు. ఇలా మూడేళ్ల కాలంలో తగ్గుముఖం పట్టి విజయాలు సాధించడంతో డ్రగ్స్ రహిత నగరంగా ప్రపంచస్థాయిలో హైదరాబాద్ ప్రథమస్థానంలో నిలిచింది. ఈ మేరకు దుబాయ్ వేదికగా నాలుగు రోజులపాటు జరిగిన వరల్డ్ పోలీస్ సమ్మిట్ (డబ్లూపీపీ) సదస్సులో నగర సీపీ సీవీ.ఆనంద్ 'ఎక్స్‌లెన్స్ ఇన్ యాంటి నార్కొటిక్' అవార్డును అందుకున్నారు. హెచ్‌న్యూ అనుసరించి వినూత్న విధానంతో ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 12దేశాల ప్రతినిధులు ఆవిష్కరించిన ప్రదర్శనలో మనకు ప్రథమస్థానం దక్కిందని సీవీ.ఆనంద్ వివరించారు. దేశంలో ఎదుర్కొంటున్న మాదకద్రవ్యాల సమస్యలు, ముఖ్యంగా కోవిడ్ తర్వాత, మాదకద్రవ్యాలు ప్రవేశించే వివిధ మార్గాలు, వివిధ ముఠాలు,పెడ్లర్లనుపట్టుకోవడంపై చర్చించినట్లు పేర్కొన్నారు.

# నేటి నుంచి మెట్రో టికెట్ ధరలు అమల్లోకి

-కనిష్టం రూ.12, గరిష్టం రూ.75కి పెంపు



**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త**

పెరిగిన మెట్రో రైలు ఛార్జీలు శనివారం నుంచి అమలుకానున్నాయి.ఇకపై మెట్రో రైలు టికెట్ ధర కనిష్టంగా రూ.12 కాగా.. గరిష్టంగా రూ.75గా పెరగనుంది. ప్రస్తుతం మెట్రో రైలులో టికెట్ కనిష్ట ధర రూ. 10.. గరిష్టంగా రూ.60గా ఉంది. ఈ పెంచిన ధరలు ఈనెల 17వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ ఇప్పటికే విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. పెరుగుదల 20 నుంచి 25 శాతం వరకు ఉంది. ఛార్జీలనే కాదు దూరం కుదించి శ్లాబ్‌లను మార్చడంతో మధ్య శ్లాబుల్లో ఉన్న ప్రయాణికులపై పెంపు భారం అధికంగా ఉంది. ఛార్జీల పరంగా పది శ్లాబులు ఉన్నాయి. ఇందులో మార్పు లేకున్నా పలు శ్లాబుల్లో దూరం కుదించారు.ఈ సవరణతో వార్షికంగా రూ.100 కోట్ల పైనే అదనపు ఆదాయం వస్తుందని ఎల్అండ్‌టి మెట్రో అధికారులు అంచనా వేస్తున్నారు.

**మెట్రో ఛార్జీలు ఇలా..**

మొదటి 2 స్టాపుల వరకు రూ.12లు ఛార్జిగా ఉండనుంది. అలాగే 2 నుంచి 4 స్టాపుల వరకు రూ.18 ఛార్జి,4 నుంచి 6 స్టాపుల వరకు రూ.30 ఛార్జి, 6 నుంచి 9 స్టాపుల వరకు రూ.40 ఛార్జి, 9 నుంచి 12 స్టాపుల వరకు రూ.50 ఛార్జి, 12 నుంచి 15 స్టాపుల వరకు రూ.55 ఛార్జి, 15 నుంచి 18 స్టాపుల వరకు రూ.60 ఛార్జి, 18 నుంచి 21 స్టాపుల వరకు రూ.66 ఛార్జి, 21 నుంచి 24 స్టాపుల వరకు రూ.70 ఛార్జి,26 కి.మీ నుంచి ఆపై స్టాప్‌లకు రూ.75లు చొప్పున వసూలు చేస్తారు.

**ప్రయాణికుల నుంచి విమర్శలు..**

ఒక్కసారిగా 20 నుంచి 25 శాతం టికెట్ ధరలు పెరగడంతో ప్రయాణికుల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. సోషల్ మీడియా వేదికగా మెట్రోపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ఛార్జీలతో సామాన్య, మధ్య తరగతి ప్రయాణికులను మెట్రో దూరం చేసుకుంటుందని పేర్కొంటున్నారు.పెంచిన మెట్రో ధరలతో ప్రయాణికుల సంఖ్య తగ్గే అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా మహిళా ప్రయాణికులకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం సదుపాయం ఉండటంతో మెట్రోకు దూరం కావచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# మిస్ వరల్డ్ పోటీల వేళ.. ఇజ్రాయిల్ జెండా తొలగింపు

**హైదరాబాద్, మే16, ప్రభాతవార్త:** మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్న వేళ సచివాలయం ఎదుట ఓ యువకుడు ఇజ్రాయిల్ జాతీయ పతకాన్ని తొలగించిన వైనం సంచలనం రేపింది. గురువారం రాత్రి 9గంటల ప్రాంతంలో సచివాలయం ప్రాంగణం వద్ద వందకు పైగా దేశాలకు సంబంధించిన జాతీయ పతకాలను ఎగురవేశారు. ప్రపంచదేశాల సుందరీమణులు సచివాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో ఆయా దేశాల జాతీయ పతాకాలను ఎగురవేశారు. అయితే ఆయా దేశాల జాతీయ పతాకాలను ఎగురవేసిన కొద్దిసేపట్లోకి బైక్‌పై వచ్చిన కొందరు ఇజ్రాయిల్ జాతీయ పతాకాన్ని తొలగించారు. అనంతరం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియలో పోస్టు చేశారు. ఈ విషయం తెలిసిన సైఫాబాద్ పోలీసులు రంగంలోకి దిగి ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. ఇజ్రాయిల్ జాతీయ పతాకాన్ని తిరిగి ఉండేలా ఏర్పాటు చేశారు. ఈ చర్యలకు పాల్పడిన వారిలో కొందరిని గుర్తించినట్లు సమాచారం. వీరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

## ఘనంగా ముగిసిన అంజన్న జాతర



అంజన్న జాతరలో అన్నదానం నిర్వహిస్తున్న సామ ధర్మారెడ్డి కుటుంబ సభ్యులు.

**వనస్థలిపురం. మే.16.ప్రభాతవార్త :**
బి.యన్.రెడ్డి.నగర్ డివిజన్ లోని సాహెబ్ నగర్ లో గల శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో గత మూడు రోజులుగా జరుగుతున్న స్వామివారి జాతర శుక్రవారంతో ముగిసింది. సామ ధర్మారెడ్డి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మూడు రాజుల పాటు స్వామివారి జాతరను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా గ్రామప్రజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో.మురళీకృష్ణ, వనస్థలిపురం ఇన్స్పెక్టర్ సి.ఎచ్.శ్రీనివాస్, ఆలయ పూజారులు దీన్ దయాల్, హేమంత్ త్రివేది, ముద్ద గౌని చంద్రకాంత్ గౌడ్, నాగరాజు గౌడ్, నాంపల్లి నాగరాజు, బాలరాజు, కొంగరి మహేష్, సందీప్, నారాయణ, భిక్షపతి, కాశీనాథ్, గంగం శివశంకర్, మధు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. జాతరకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, గ్రామ ప్రజలకు, పరిసర కాలనీల ప్రజలకు చంద్రకాంత్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

## భారీగా పలికిన కొబ్బరికాయ వేలం ధర



**మల్కాజిగిరి మే16,ప్రభాతవార్త :**
ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నాడు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె వెంకన్న ,ఆలయ కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి సమక్షంలో కొబ్బరి కాయ మరియు పూజ ద్రవ్యాలు అమ్ముకొనుటకు వేలం పాట ను నిర్వహించారు. ఒక సంవత్సర కాలం పరిమితి గల వేలం పాటలో పాల్గొన్న పాటదారులలో అత్యధిక వేలం పాట ను యాదమ్మ 3,52,000/ ( అక్షరా మూడు లక్షల యాభై రెండు వేలుకు) కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకోనుటకు వేలం పాటను కైవసం చేసుకున్నారు. . తేది 17 మే 2025 నుంచి వచ్చే సంవత్సరం 16మే 2026 వరకు పాట అమలులో ఉంటుంది.పాట సమయంలో సూచించిన నిబంధనలకు లోబడి అమ్ముకోవాలని ఆలయ అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ముదుంబై వెంకట రమణాచార్యులు ,తులసి వెంకట రమణా చార్యులు, క్లార్క్ సంద్ర సుధాకర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాది శంకర్ , హేమంత్ కుమార్,సురేష్ కుమార్ సింగ్ , రవీంద్రారెడ్డి , అనిత ,పద్మావతి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


## విజయవంతంగా వేసవి శిక్షణ శిబిరాలు
### -ఉప విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న ఉపవిద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, చిత్రంలో ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి తదితరులు

**మలక్ పేట ,మే 16, ప్రభాతవార్త :** విజయవంతంగా వేసవి శిక్షణ శిబిరాలు ముగిసాయని సైదాబాద్ మండలం ఉప విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, మలక్ పేట ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి లు పేర్కొన్నారు. మలక్ పేట ప్రభుత్వ పాఠశాలలో మే 1 వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహించారు. వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు వారు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాన్స్, లలిత కళలు, స్పోకెన్ ఇంగ్లీష్ లలో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వేసవి శిక్షణ శిబిరాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరిగిందని వివరించారు. అనంతరం వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


## త్రినేత్ర ఆంజనేయ స్వామిని దర్శించుకున్న రామ్మోహన్ గౌడ్



శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న రామ్మోహన్ గౌడ్ తదితరులు.

**వనస్థలిపురం. మే.16.ప్రభాతవార్త :**
సాహెబ్ నగర్ లోని శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి దేవాలయ జాతరను పురస్కరించుకొని పిసిసి మాజీ కార్యదర్శి మరియు ఎల్ బి నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ గారు గురువారం రాత్రి శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంలో స్వామి వారిని దర్శించుకొన్న వారిలో వెంకట్రావు, కృష్ణా గౌడ్, మనీష్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్, నాగరాజు, మహేష్, కోటేష్, సాయి, శాండీ, ఆశీష్, మణి, సోను తదితరులున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



**మల్కాజిగిరి మే16,ప్రభాతవార్త :**
ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని షిరిడీ నగర్ 30 లక్ష్ తో కొనసాగుతూన్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ పై ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డీ ఈ లౌక్యా ఏ ఈ శ్రీకాంత్, బాబు, కిషోర్ సత్యనారాయణ కాలని వాసులు రంజిత్ కుమార్,మురళీ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## చిలుకానగర్‌లో అఖిలపక్షం ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

**ఉప్పల్, మే 16 ప్రభాతవార్త :** జమ్మూకాశ్మీర్‌లోని పెహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడులకు బదులుగా ప్రధాని మోడీ నాయకత్వంలో త్రివిధ దళాల శౌర్య పరాక్రమంలో అపరేషన్ సిందూర్ చేపట్టిన పాకిస్తాన్‌కు తగిన గుణపాఠం చెప్పారని పలువురు అఖిలపక్ష కమిటి నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం రాత్రి చిలుకానగర్‌లో అఖిలపక్ష కమిటి ఆధ్వర్యంలో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు నేతలు మాట్లాడుతూ పెహల్గామ్ ఘటనతో దేశంలోని అనేక ప్రాంతాల నుంచి విహారయాత్రకు వెళ్లిన పౌరులను కుటుంబ సభ్యుల ముందే నుదుట సిందూరం చెరిపివేశారని పేర్కొన్నారు. ఆడపడుచుల నుదిటి సిందూరాన్ని ప్రధాని మోడీ అపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ తీసుకుని పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలను మట్టుపెట్టారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు దేవసాని బాలచందర్, జెల్లి మోహన్, బూర్గుల రమేష్‌గౌడ్, పలుగుల యాదగిరి, గుడి మధుసూధన్‌రెడ్డి, డా.అశోక్, జ్ఞానేశ్వర్, సంఘి స్వామి యాదవ్, తెలంగాణ సంపత్, పాల్వంచ విఠల్, సకినాల ప్రసాద్, ఆకిటి బాల్‌రెడ్డి, ఒర్సు శేఖర్, బోడ విద్యాసాగర్, శామీర్‌పేట చంద్రయ్య, రామరాజు యాదవ్, దుర్గ కృష్ణ, జె.కిషన్, వాసు, సబ్బని సతీష్, రాంచర్ల బలరామ్, నరేందర్‌రెడ్డి, భవానందం, బాలమల్లేష్, చందు, శ్రీనివాస్, రాజేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



చిలుకానగర్‌లో తిరంగా ర్యాలీలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు

## హై బిపి సైలెంట్ కిల్లర్ ప్రతి ఒక్కరూ బిపి చెక్ చేయించుకోవాలి : కేర్ వైద్యులు

**మలక్ పేట,మే 16, ప్రభాతవార్త:**
ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అధిక రక్తపోటు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేసింది. ప్రతినిత్యం మీ బీపీ తెలుసుకోని అదుపులో ఉంచుకోవాలని కేర్ ఆస్పత్రి వైద్యులు ప్రజలను అప్రమత్తం చేశారు. హైపర్‌టెన్షన్‌ను "సైలెంట్ కిల్లర్"గా పరిగణిస్తారని ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు లేకుండా, ఇది గుండె, బ్రెయిన్, కిడ్నీలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలిపారు ఈ సందర్భంగా మలక్ పేట కేర్ ఆసుపత్రి సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ "హై బీపీ వలన బ్రెయిన్ స్ట్రోక్, గుండెపోటు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి సమస్యలు రావచ్చని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు రెగ్యులర్‌గా బీపీ చెకప్‌లు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 1.28 బిలియన్ల మందికి పైగా హైపర్‌టెన్షన్ తో బాధపడుతున్నారని, భారతదేశంలో దాదాపు 22 కోట్ల మందికి ఈ సమస్య ఉన్నప్పటికీ, 50 శాతం మందికి బిపి ఉందనే విషయం తెలియకపోవడమే ఆందోళనకరమైన విషయమని అన్నారు. హైబీపీ నివారణకు తక్కువ ఉప్పు తీసుకోవడం, నిత్యం 30 నిమిషాల వ్యాయామం చేయడంతో పాటు ఒత్తిడిని తగ్గించుకోవడం, మద్యం, ధూమపానం వంటి వాటికి దూరంగా ఉండాలని, బిపి రాకుండా తగిన ఆరోగ్య సూత్రాలు పాటించాలని సూచించారు. 30 ఏళ్లు పైబడిన ప్రతివారు తమ బీపీని పరీక్షించించుకోవాలంటూ కేర్ హాస్పిటల్స్ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామని, ముందస్తుగా గుర్తిస్తే ప్రాణాలు రక్షించవచ్చని ఆయన తెలిపారు.

## ఉప్పల్‌లో కురుమ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ

**ఉప్పల్, మే 16 ప్రభాతవార్త :** ఉప్పల్ బీరప్పగడ్డలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన కురుమ భవనం నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి పభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, క్యామ మల్లేష్, కార్పొరేటర్లు ఎం.రజితరెడ్డి, బన్నాల గీత పలువురు కురుమ సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. పేదల కోసం కురుమ భవనం నిర్మించి వారికి అన్ని విధాలుగా చేయూత అందిస్తున్నామని తెలిపారు. సుమారు 24వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్థులలో ఈ భవనం నిర్మిస్తున్నారని తెలిపారు. సుమారు 450 సంవత్సరాల చరిత్ర ఉన్న బీరప్ప ఆలయంలో కొత్త భవనం నిర్మించడం అభినందనీయమన్నారు. పేదలకు పెళ్లిలకు ఉచితంగా భవనం అందిస్తామని తెలిపారు. కురుమలు అర్థికంగా, సామాజికంగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొరిగె రమేష్, రాష్ట్ర కార్యదర్శి గొరిగె మల్లేష్, ఆవుల లక్ష్మయ్య, బండారు హనుమంతు, డా.ఆర్.వీరయ్య, డా. శ్రీధర్, బుగ్గ పరాంధామ, హమాలీ శ్రీను, గోపు సదానంద్, జోన్ అధ్యక్షుడు రేవు కృష్ణయ్య, గొరిగె పెద్ద మల్లేష్, చౌదరిపల్లి పర్వతాలు, బెల్లం గట్టయ్య, జన్ని రఘు, కొండ్రు హనుమంతు, సోము జంగయ్య, చిందం వెంకటేష్, బర్ల కృష్ణ, గొరిగె బాలమల్లేష్, ఐలయ్య, ఎర్ర శ్రీనివాస్, కర్రె శ్రీనివాస్, దేవేందర్, పెంటయ్య, బండారి మంజుల, సోము బాలమణి, బండ సురేష్, నర్రి మహేందర్, ముత్యంగారి రాకేష్, లత,మోటె నరసింహా, గువ్వల పోచయ్య, కంకల ఎలేందర్, కొల్లు బాలరాజు, ముత్యంగారి రవి, గొరిగె మహేష్, బట్కిరి బీరప్ప, గొరిగె ఐలేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ కురుమ సంఘం భవన నిర్మాణం భూమి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య, మాజీ ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం, క్యామ మల్లేష్, కార్పొరేటర్లు ఎం.రజితరెడ్డి, బన్నాల గీత తదితరులు

## సబితారెడ్డిని విమర్శించే అర్హత భాస్కర్‌రెడ్డికి లేదు: రామిడి రాంరెడ్డి

**సరూర్‌నగర్, మే 16 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి అహోరాత్రులు కృషి చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డికి లేదని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డిపై భాస ్కర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. నియోజకవర్గ పేదల సంక్షేమం కోసం, ఇక్కడి ప్రాంతాల అభివృద్ధికి సబితారెడ్డి అంకిత భావంతో పని చేస్తున్నారనే విషయాన్ని భాస్కర్‌రెడ్డి గమనించాలని ఆయన సూచించారు. గత బిఆర్ఎస్ పాలనలో వందల కోట్ల నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత తమ నాయకురాలు సబితమ్మకే దకు ్కతుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతల పనికి మాలిన ఆరోపణలను సబితారెడ్డి అసలు పట్టించుకోరనీ అయితే తాము మాత్రం ఆమెను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని రాంరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, నియోజకవర్గ బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ, పార్టీ నాయకులు భీమిడి జంగారెడ్డి, దీప్‌లాల్ చౌహాన్, రాంనర్సింహాగౌడ్, సాజిత్, సామ సుదర్శన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బొర్ర మాధవరెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



సబితా ఇంద్రారెడ్డిపై దేప భాస్కర్‌రెడ్డి చేసిన విమర్శలను ఖండిస్తున్న రామిడి రాంరెడ్డి తదితరులు

## వైభవంగా లక్ష్మీ గణపతి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



అభిషేకాలు నిర్వహిస్తున్న వేద పండితులు: చిత్రంలో ఆలయ ఛైర్మన్ తీగల సుభాష్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, మే 16 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర స్వామి సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ 12వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటీ ఛైర్మన్ తీగల సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు వార్షిక బ్రహ్మోత ్సవ పూజలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రెండవ రోజు శుక్రవారం పంచగవ్యాధివాసం, పంచామృత అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్ ఎంవి కృష్ణారావుతో పాటు పలువురు సభ్యులు, వివిధ కాలనీల ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

### ఓపెన్ జిమ్‌లో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బాలుడు దుర్మరణం

**సరూర్‌నగర్, మే 16 ప్రభాతవార్త:**
ఓపెన్ జిమ్‌లో ఆడుకుంటున్న ఓ బాలుడు అనుకోకుండా ప్రమాదానికి గురై దుర్మరణం పాలయ్యాడు. ఈ విషాదకర సంఘటన మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం జిల్లెలగూడ దాసరి నారాయణ రావు కాలనీకి చెందిన నిఖిల్ (5) అనే బాలుడు ఇంటికి సమీపంలోని మీర్‌పేట్ మంత్రాల చెరువు వద్దనున్న ఓపెన్ జిమ్ ఆటపరికరాల ప్రాంతానికి ఆడుకోవడానికి గురువారం సాయంత్రం వచ్చాడు. అయితే ఎయిర్ స్వింగ్‌తో ఆడుకుంటున్న క్రమంలో ఒక్కసారిగా ఇనుప కడ్డీ విరిగి నిఖిల్‌కు తీవ్ర గాయమైంది దీంతో హుటాహుటిన పిసల్ బండ చౌరస్తాలోని ఒవైసీ ఆసుపత్రికి తరలించగా అక్కడ పరీక్షించిన డాక్టర్లు అప్పటికే నిఖిల్ మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు బాలుడి తండ్రి ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన బాలుడు నిఖిల్ (ఫైల్ ఫోటో)

### ఎంఎంటిఎస్ సేవలు మరింత విస్తరించాలి : ఎన్వీఎస్ఎస్



దక్షిణ మధ్య రైల్వే అధికారులతో భేటి అయిన మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

**రామంతాపూర్, మే 16 ప్రభాతవార్త :** నగరంలో ఎంఎంటిఎస్ సేవలు మరింత విస్తరించాలని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారి అరుణ్‌కుమార్‌జైన్‌ను కలిసి పలు అంశాలు చర్చించారు. మెట్రో రైలు చార్జీలు పెరిగిన నేపథ్యంలో నగరంలో పలు ప్రాంతాలను కలుపుతూ నడుస్తున్న ఎంఎంటిఎస్ రైలును పౌరులు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని కోరారు.ఎన్ఎఫ్‌సి బ్రిడ్జి విస్తరణతోపాటు, చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జిహెచ్ఎంసి,ఆర్‌టిసి, ఐడిసి రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకుని రావాలని కోరారు. దీనిపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు రైల్వే అధికారులు పాల్గొన్నారు.

### నేడు ఉప్పల్ సర్కిల్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**ఉప్పల్, మే 16 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఉప్పల్ ఎఇ నిఖిల్ తెలిపారు. ఉప్పల్ రాఘవేంద్రనగర్, బీరప్పగడ్డ, సాయిరాంకాలనీ, బ్యాంక్ కాలనీ, ధర్మపురికాలనీ, ప్రశాంతినగర్, ఈస్‌ట కళ్యాణపురి తదితర ప్రాంతాల్లో ఉదయం పదిన్నర నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా రామంతాపూర్‌లోని చర్చికాలనీ ఫీడర్ పరిధిలోని రామంతాపూర్ నెహ్రునగర్, ఇందిరానగర్, ఆనందనగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 11 వరకు, కామాక్షిపురం పరిధిలోని రాంరెడ్డినగర్, వాసవినగర్, కామాక్షిపురం పోచమ్మ దేవాలయం పరిధిలో సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు.

## తిరంగా యాత్ర విజయవంతం చేయాలి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న కృష్ణప్రకాష్, సుమన్ గౌడ్

**ఎల్‌బినగర్, మే 16 ప్రభాతవార్త:**
ఆపరేషన్ సిందూర్ విజయం నేపథ్యంలో, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంతా ఏకమై అభినందనలు, ప్రశంసలు తెలుపాలని ఎస్సీ సెల్ మోర్చా నాయకుడు కృష్ణప్రకాష్, రంగారెడ్డి జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు బత్తుల సుమన్‌గౌడ్ కోరారు. భారత త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞత, భారత ప్రజల ఐక్యత చాటడానికి తెలంగాణ బిజెపి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద ఘనంగా తిరంగా యాత్ర నిర్వహించబడుతుందని కరపత్రాలను వారు పంపిణీ చేశారు. మన దేశ సైనికుల పోరాట పటిమను కీర్తిస్తూ, భారతదేశంపై ప్రేమను చాటుతూ ప్రతీ ఒక్కరూ, రాజకీయ పార్టీలకు అతీతంగా ఈ తిరంగా యాత్రలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాజస్థాన్ సమాజ్ ప్రతినిధి సురేష్‌చౌదరి, బిజెపి నాయకులు రామ్మోహన్, వెంకటేష్ మామ, భార్గవ్ పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలి : చిట్టుపాక ప్రభాకర్

**మలక్ పేట ,మే 16, ప్రభాతవార్త :** దేవాలయం నిర్మాణం పనులను వెంటనే చేపట్టాలని తెలంగాణ మాదిగ రాజకీయ పోరాట సమితి ఫౌండర్ అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఒ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసారంబాగ్ డివిజన్ పరిధిలోని శాలివాహనగర్ వాంబే కాలనీలో దుర్గమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ దేవాలయాన్ని నిర్మిస్తామని చెప్పి నాలుగు సంవత్సరాలు గడుస్తోందని, ఇప్పటి వరకు ఎటువంటి నిర్మాణం పనులు చేపట్టలేదని ఆరోపించారు స్థానికంగా ఉంటున్న ప్రజలు బోనాల పండుగ సందర్భంగా పూజలు చేసుకోవడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వెంటనే దేవాలయ నిర్మాణం పనులను చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మారోజు సోమరాజుకు ఆర్థిక సాయం అందజేత



**నేరేడ్ మెట్, మే 16.ప్రభాతవార్త :** మల్కాజ్గిరి సర్కిల్ వినాయక నగర్ డివిజన్ కు చెందిన మారోజు సోమరాజు గత కొంతకాలంగా లివర్ క్యాన్సర్ తో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమరాజు వైద్య ఖర్చుల నిమిత్తం విస్సు ట్రస్ట్ చైర్మన్ బంగారు తాతారావు ఇచ్చిన 41000 రూపాయల చెక్కును స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ జబ్బులతో నిరుపేదలు అల్లాడుతున్న సమయంలో సహృదయంతో ఆర్థిక సహాయాన్ని అందించడం హర్షణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మల్కాజిగిరి మండల అధ్యక్షుడు బాషపల్లి రమేష్ చారి, తెలంగాణ ఉద్యమకారుడు బంగారు మల్లేష్ ఆచారి,ట్రస్ట్ సభ్యులు,మల్కాజిగిరి మండల కోశాధికారి అనంతం శ్రవణ్,కుమార్ మారోజు సుకుమార్,టిఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి గోపాల్,మల్లేష్ పాల్గొన్నారు.

### క్రీడలో స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి : ఉప్పల



కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

**ఎల్‌బినగర్, మే 16 ప్రభాతవార్త:**
క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు.నాగోల్ డివిజన్ బండ్లగూడలోని సహభావన టౌన్‌షిప్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాడ్మింటన్ కోర్టును శుక్రవారం ఉప్పల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి అన్నారు.ఈ కార్యక్రమంలో ఫణి కుమార్, కాంగ్రెస్ నాయకులు నరేష్, ప్రగతి, చైతన్య, శరత్, నాగరాజ్, విష్ణు, ప్రకాశ్, అభి, రాజేందర్‌రెడ్డి, ఢిల్లీ నరేష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## సాధారణ సమ్మె జూన్ 9కి వాయిదా



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు.

**హయత్‌నగర్, మే 16 ప్రభాతవార్త:**
పహల్ గామ్ లో జరిగిన ఉగ్ర దాడుల నేపథ్యంలో మే 29న నిర్వహించాలనుకున్న దేశవ్యాప్త సాధారణ సమ్మెను జులై 9వ తేదీకి వాయిదా వేసినట్లు ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం హయత్ నగర్ లో నాయకులు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మే 20న కార్మికులు పరిశ్రమలలో, కార్యాలయాల్లో భారీ ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి, మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రమావత్ సక్రు నాయక్, ఏఐటీయుసీ మండల కార్యదర్శి గోల్కొండ నాగరాజు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పాఠశాలలు అండగా నిలవాలి
### -అడిషనల్ డిజిపి వెంకటరమణ




అత్యధిక మార్కుల పొందిన వారికి సన్మానిస్తున్న అడిషనల్ డీసీపీ వెంకటరమణ కరస్పాండెంట్ రాజేష్.

**కుషాయిగూడ మే 16 ,ప్రభాతవార్త :**
మెరుగైన విద్యా ప్రమాణాలతో పాటు ఆర్థిక స్తోమత లేని ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందే విధంగా పాఠశాల కృషి చేయాలని మల్కాజిగిరి అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఇన్ వెంకటరమణ పేర్కొన్నారు. విజయ హైస్కూల్లో పది విద్యార్థుల విజయోత్సవ సంబరాలు విజయ హైస్కూల్ కాప్రలో పదవ తరగతి విద్యార్థులు ఫలితాల ప్రభంజనం సృష్టించిన తరుణంలో విజయోత్సవ సభను పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉత్తమ విద్యను అభ్యసించి తమ అనుభవం,నైపుణ్యం,ప్రతిభను పొందిన తర్వాత విదేశాలకు వెళ్లకుండా భారతదేశంలోనే సేవలందిస్తూ అభివృద్ధిలో భాగస్వాములై ప్రపంచంలో దేశాన్ని ప్రథమస్థానంలో నిలిచేలా కృషి చేయాలన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు ఈశ్వర్,సత్య ప్రసాద్ సర్వితలకు నగదు పురస్కారాలు,జ్ఞాపకాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొప్పునూరి బసప్ప, కరస్పాండెంట్ కొప్పునూరు రాజేశ్వర్, డైరెక్టర్ కొప్పునూరు వీణ, దేవినేని వెంగబాబు, అద్దంకి పద్మావతి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు సభను విజయప్రదం చేశారు.

### కాంగ్రెస్ హయాంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం అందిస్తున్న కమిషనర్

**హయత్ నగర్, మే 16 ప్రభాతవార్త :** అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ గంట అనుపమ లక్ష్మారెడ్డి అన్నారు. 4వ వార్డు పరిధిలో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరయిన లబ్దిదారులకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి మంజూరి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా గంట లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... 4వ వార్డులో స్థలాలు ఉన్న 16 మందికి ఇందిరమ్మ ఇళ్ళ నిర్మానానికి నిధులు మంజూరయినట్లు తెలిపారు. ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. దీనికి సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డికి నేతల ఘన నివాళి



ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఉప్పల్ రైతు సంఘం నేతలు

**ఉప్పల్, మే 16 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సేవలు చిరస్మరణీయమని పలువురు నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ లక్ష్మారెడ్డికాలనీ, ప్రశాంతినగర్ కాలనీలో బండారి రాజిరెడ్డి సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు దుబ్బ నరసింహారెడ్డి, మేకల హనుమంతరెడ్డి, గోనె అర్జున్‌రెడ్డి, శామీర్‌పేట ధర్మారెడ్డి, మేకల మధుసూధన్‌రెడ్డి పలువురు రైతు సంఘం నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి చేసిన సేవలు అభినందనీయమన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. అదే విధంగా ఉప్పల్ ప్రశాంతినగర్ కాలనీలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, పలువురు కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. రాజిరెడ్డి చేసిన సేవలను స్మరించారు.ఈ కార్యక్రమంలో పలువురు కాలనీ సంఘం సభ్యులు, పార్టీల నేతలు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో డెంగ్యూ అవగాహన ర్యాలీ




ఉప్పల్‌లో డెంగ్యూ అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న డిసి అంజనేయులు తదితరులు

**ఉప్పల్, మే 16 ప్రభాతవార్త :** డెంగ్యూ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఉప్పల్ డిప్యూటి కమిషనర్ అంజనేయులు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయం నుంచి జాతీయ డెంగ్యూ అవగాహన దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమిషనర్ అంజనేయులు మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం, పాడైన వస్తువులు ఉంచుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### క్రాఫ్ట్ జాన్ సేవలు ప్రశంసనీయం : వక్తల పిలుపు

**రామంతాపూర్, మే 16 ప్రభాతవార్త :** క్రాఫ్ట్ జాన్ ఫౌండేషన్ నాబార్డ్ సౌజన్యంతో మానసిక దివ్యాంగులైన పెద్ద వారికి వివిధ రకాల చేతితో తయారు చేసే హ్యాండీక్రాఫ్ట్స్ అలంకరణ వస్తువుల ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం సెయింట్ జాన్ సెమినరీలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ మానసిక దివ్యాంగులు తయారు చేసిన వివిధ రకాల వస్తువులు హ్యాండీక్రాఫ్ట్స్‌ను కార్పొరేట్ స్థాయిలో ప్రచారం కల్పించి విక్రయించడంలో క్రాఫ్ట్ జాన్ చేసిన కృషి ప్రశంస నీయమన్నారు. మానసిక దివ్యాంగులలో ఆత్మ విశ్వాసం పొందు తుందన్నారు. సాధన మెంటలీ హ్యాండీక్రాఫ్ట్స్ స్పెషలిస్ట్ శంకర్, ఫౌండేషన్ కిరణ్, ఆర్గనైజేషన్ వివాన్ స్ఫూర్తి స్పెషలిస్ట్ స్కూల్ యాక్షన్ ఫర్ ఆర్టిజన్ ఫౌండేషన్, మానసిక దివ్యాంగుల శిక్షణ సంస్థలు పాల్గొన్నారు.